

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో విడత అడ్మిషన్లు

ప్రజాశక్తి - కామవరపుకోట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికిగాను బిఎ (పొలిటికల్ సైన్స్), బిఎ (ఎకనామిక్స్), బికాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బిఎస్‌సి (జువాలజి) కోర్సుల్లో ప్రవేశానికి రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుండి 24వ తేదీలోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు కళాశాల ఆప్షన్స్ నమోదు ప్రక్రియ ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్ పొందిన వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా స్కాలర్‌షిప్ సదుపాయం ఉంటుందని తెలిపారు. అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి బాలికలకు ఉచిత హాస్టల్ వసతి సదుపాయం కల్పించినట్లు విజయబాబు పేర్కొన్నారు.

కార్పొరేషన్లు కాసులిచ్చేనా..!

ఎస్‌సి, బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలపై మళ్లీ చర్చ

కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వం

బ్యాంకు రుణాల నిలిపివేతతో సామాన్యుల ఉపాధికి గండి

రుణాలందిస్తే ఉపాధికి మరింత ఊతం

ప్రభుత్వ నిర్ణయం కోసం జనాల ఎదురుచూపు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీలకు అండగా నిలిచే కార్పొరేషన్ల నుంచి బ్యాంకు రుణాల మంజూరుపై జనాల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. గత ప్రభుత్వం కార్పొరేషన్ల నుంచి మంజూరు చేసే బ్యాంకు రుణాలను నిలిపివేయడంతో సామాన్య ప్రజానీకం ఉపాధి అవకాశాలకు గండిపడింది. అప్పట్లో కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంపై వైసిపి ప్రభుత్వంపై టిడిపి తీవ్ర విమర్శలు గుప్పించింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం వస్తుందని అంతా ఆశలు పెట్టుకున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుపై ప్రభుత్వ నిర్ణయం కోసం అంతా వేచిచూస్తున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 39 లక్షల వరకూ జనాభా ఉన్నారు. వీరిలో ఎస్‌సి జనాభా 20 శాతం వరకూ ఉండగా, ఎస్‌టి జనాభా 5.93 శాతం వరకూ ఉంది. బిసిలు, మైనార్టీలు పెద్దసంఖ్యలో ఉన్నారు. జిల్లాలో 80 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువనే ఉన్నారు. గత ప్రభుత్వాలు వెనుకబడిన తరగతులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేవి. కార్పొరేషన్ ద్వారా వచ్చే బ్యాంకు రుణాలతో ఎంతోమంది నిత్యావసర దుకాణాలు వంటి చిరువ్యాపారాలతోపాటు పాడిపశువులు, వ్యవసాయ యంత్రాలు, ప్రయాణ వాహనాలు వంటివి కొనుగోలు చేసుకుని ఉపాధి పొందేవారు. సబ్సిడీ పోను మిగిలిన సొమ్ముకు ప్రతినెలా వాయిదాలు చెల్లించి ఉపాధి ఏర్పర్చుకునే పరిస్థితి ఉండేది. 2014-19 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల కింద పెద్దఎత్తున రుణాలు మంజూరు చేసింది. యూనిట్‌కు రూ.రెండు లక్షల నుంచి రూ.లక్ష వరకూ రుణం ఇచ్చారు. ఎస్‌సి సామాజిక తరగతి లబ్ధిదారులకు రూ.20 లక్షల రుణంతో కార్లు సైతం ఇచ్చారు. వీటితో ఎన్నో ఎస్‌సి కుటుంబాలు ఉపాధి ఏర్పర్చుకున్నాయి. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆయా తరగతుల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఈ కారణంగానే గడిచిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీ లభించింది. వైసిపి ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లను 120 వరకూ పెంచారు. సామాజిక తరగతులవారీగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి ఛైర్మన్లను, డైరెక్టర్లను సైతం ఏర్పాటు చేసింది. కార్పొరేషన్లకు సంబంధించి కార్యాలయాల ఏర్పాటుగాని, వాటి ద్వారా రుణాలు మంజూరుగాని చేపట్టలేదు. ప్రభుత్వం మారడంతో కార్పొరేషన్ల నుంచి రుణాలు మంజూరు చేయాలని అంతా కోరుతున్నారు.

రుణాలు పెంచి మంజూరు చేస్తేనే మేలు

బ్యాంకు రుణాలు రూ.ఐదు లక్షల వరకూ పెంచి కార్పొరేషన్ల ద్వారా అందించాలని ఆయా సామాజిక తరగతులు కోరుతున్నాయి. గతంలో రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షలు ఇచ్చేవారని, ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ సొమ్ము ఏమాత్రం సరిపోదని చెబుతున్నారు. బ్యాంకు రుణాల మంజూరులోనూ నిబంధనలను సరళతరం చేయాలని కోరుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీ తరగతులతోపాటు వెనుకబడిన ఇతర సామాజిక తరగతులకు కార్పొరేషన్ రుణాలు అందిస్తే ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి కుటుంబం ఆర్థికంగా పైకి ఎదిగే విధంగా చర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబు చెబుతున్నారు. కార్పొరేషన్ రుణాల మంజూరు అందుకు దోహద పడుతుందనే అభిప్రాయం నెలకొంది.

వైభవంగా హర్‌ఘర్ తిరంగా

ఏలూరులో భారీ బైక్ ర్యాలీ



ర్యాలీలో కలెక్టర్, ఎస్‌పి, జెసి, ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జాతీయ పతాకం ఔన్నత్యాన్ని, ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు, ప్రతిఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఏలూరులో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇండోర్ స్టేడియం వద్ద ఈ ర్యాలీని ఎంఎల్‌ఎలు బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ ప్రారంభించారు. జాతీయ సమైక్యత చాటిచెప్పేలా కొనసాగిన ఈ ర్యాలీ వివిధ ప్రాంతాల మీదుగా జ్యూట్‌మిల్లు సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సాగింది. తిరిగి ఇండోర్ స్టేడియంకు చేరింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎలు బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడడం దేశ పౌరులుగా ప్రతిఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. అజాదికా అమృత్ మహోత్సవంలో భాగమైన హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ హెల్మెట్లు ధరించాలనే సందేశాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, కైకలూరు ఎంఎల్‌ఎ డాక్టర్ కామినేని శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, జెడ్‌పి సిఇఒ సుబ్బారావు, ఆర్‌డిఒ ఎన్‌ఎస్‌కె.ఖాజావలి, డిఎస్‌పి శ్రావణ్‌కుమార్, డిఎస్‌డిఒ శ్రీనివాసరావు, ఏలూరు తహశీల్దార్ శేషగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎలు చంటి, ధర్మరాజు, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి హెల్మెట్లు ధరించాలంటూ బైక్‌లు నడిపి అందరిలో ఉత్సాహం నింపారు.

సహకార సంఘాలను కంప్యూటరీకరించాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి



మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లోని లావాదేవీలు పూర్తి స్థాయిలో కంప్యూటరీకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సహకార శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో పెద్దసంఖ్యలో మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీలు, ప్రైమరీ ఫిషరీష్ సొసైటీలు, డెయిరీ కోఆపరేటివ్ సొసైటీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, ధాన్యం నిల్వ గొడౌన్లు, ఇ-సేవ వంటి కామన్ సర్వీస్ కేంద్రాలు వంటివి ఏర్పాటు చేయడం ద్వారా వాటిని మరింత ఆర్థిక పరిపుష్టి దిశగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, అర్బన్ సహకార బ్యాంకులు, ఉద్యోగుల సహకార పరపతి సంఘాలు, పాడిరైతులు, గొర్రెల పెంపకందారులు, మత్స్యకారులు తదితర సహకార సంఘాలు, సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలోని సంఘాలు తదితర అన్ని సంఘాలూ కలిపి జిల్లాలో 882 సహకార సంఘాలున్నాయన్నారు. సదరు సంఘాల్లో సభ్యత్వం, డిపాజిట్లు, రుణాలు, పెట్టుబడులు తదితర లావాదేవీలన్నీ నిర్దేశిత సమయంలో కంప్యూటరీకరించాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఐదు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను గుర్తించి, వాటి ఆధ్వర్యంలో గొడౌన్ల ఏర్పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటేషన్ కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ధాన్యం ఆరబెట్టేందుకు ర్యాంపులు నిర్మించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, వ్యవసాయ, మత్స్య శాఖ జెడిలు హబీబ్ భాషా, నెహ్రూబాబు, డిపిఒ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, నాబార్డ్ డిసిఎం అనిల్‌కాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాంఘిక అణచివేత, అసమానతలపై ఉద్యమించాలి

శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

మతం కంటే మానవత్వం గొప్పది: ఎంఎల్‌సి లక్ష్మణరావు

ముగిసిన కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు



ఎంఎల్‌సి లక్ష్మణరావు రచించిన స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న శాసనమండలి ఛైర్మన్ మోషేను రాజు

ప్రజాశక్తి - భీమవరం

సాంఘిక అణచివేత, అసమానతలపై మరింత ఉద్యమించాలని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పిలుపునిచ్చారు. భీమవరం అంబేద్కర్ భవనంలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభలో ముఖ్యఅతిథి శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లవుతున్నా నేటికీ దళితుల బతుకులు మారకపోవడం బాధాకరమన్నారు. దేశంలో నేటికీ పేదరికం, ఆకలి చావులు పెరుగుతున్నాయంటే సభ్యసమాజం సిగ్గుపడాలన్నారు. అంటరానితనం భౌతికంగా తగ్గినా, మానసికంగా కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ కీలకమైన విద్య, వైద్య రంగాల్లో కూడా కుల వివక్ష కొనసాగడం అన్యాయమన్నారు. సమాజంలో అసమానతపై కెవిపిఎస్ కృషి ఎనలేనిదని కొనియాడారు. కులనిర్మూలనకు ధైర్యంతో, చైతన్యంతో కృషి చేసే కెవిపిఎస్ కార్యకర్తలను అభినందించాలన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే వారు ఎవరైనా ఈ కెవిపిఎస్‌లో ఉండొచ్చనే సంఘం నిబంధన అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో సమాజంలో వచ్చే అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రజా సమానత్వం కోసం కృషి చేయాలని సూచించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు వంటి వ్యక్తులు అసెంబ్లీలో లేకుంటే ప్రజా సమస్యలు వెలుగులోకి రావన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పట్టుబట్టి మాట్లాడి, పోరాడేవారు పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అని కొనియాడారు. ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో వేళ్లూనుకుపోయిన కులవ్యవస్థను పెకిలించాలని పిలుపునిచ్చారు. దేశంలో మతం కంటే మానవత్వం గొప్పదన్నారు. దేశ అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా ఒకే వేదికపైకి రావాలని కోరారు. దేశంలో నిరుద్యోగం పెరగడం దేశానికే ప్రమాదమన్నారు. అనంతరం సివిల్స్‌లో ఆలిండియా 833వ ర్యాంకు సాధించిన కొయ్యే మోషేన్‌రాజు కుమారుడు కొయ్యే చిట్టిరాజును ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం, రాష్ట్ర ప్రతినిధి వర్గం సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కొయ్యే చిట్టిరాజు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలపై, అణచివేతకు గురయ్యే అణగారిన వర్గాల అభివృద్ధికి, చట్టాల అమలుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ర్యాంకు సాధించడం భీమవరంవాసిగా గర్వకారణమన్నారు. అనంతరం ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు రచించిన డిఎస్‌సి, టెట్, ఐఎఎస్ ప్రిపేర్ కావడం ఎలా అనే స్టడీ మెటీరియల్‌ను శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఆవిష్కరించారు. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్‌బాబు ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లు బి.రఘురాం, టి.చిరంజీవి, జి.నటరాజు, బాగం లక్ష్మీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు, జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం

రైతుసంఘం, కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో జన జాగరణ



మాట్లాడుతున్న శ్రీనివాస్

ప్రజాశక్తి - ఉంగుటూరు

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ కంపెనీల నుండి వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎపి రైతుసంఘం, ఎపి కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో కైకరం తూర్పువీధి రామాలయం వద్ద జన జాగరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలు లూటీ చేస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేటీకరించాలనే ప్రయత్నాలు దారుణమన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కౌలురైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల కోసం ఈ నెల 24, 25 తేదీల్లో జిల్లాస్థాయి సమావేశాలు జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనుండటం శుభ పరిణామన్నారు. ఈ సదస్సుల్లో పేదలు, దళితులు, గిరిజనుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ పోడు కొట్టిన గిరిజనుల భూములకు పట్టాలివ్వాలని కోరారు. ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, రైతు, కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని కోరారు. జిల్లా సమావేశాలకు అన్ని మండలాల నుంచి సుమారు 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు ముఖ్యనాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు తామా ముత్యాలమ్మ, కారం దుర్గ, అందుగుల ప్రభాకర్ పాల్గొన్నారు.


14 మంది చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 14 మంది తలసేమియా, సికిల్‌సెల్, ఎనీమియా వ్యాధి చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తదాతల సహకారంతో క్రమం తప్పకుండా తలసేమియా, సికిల్‌సెల్, ఎనీమియా చిన్నారులకు రక్త మార్పిడి నిర్వహిస్తున్నామని, అవసరమైన మందులతోపాటు దాతల సహకారంతో ఉచితంగా భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తలసేమియా చిన్నారులతోపాటు వారి సహాయకులు 35 మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు మల్లినేని బెనర్జీకి కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి.సీతారాం, డాక్టర్ వరప్రసాదరావు, రెడ్‌క్రాస్ నర్సింగ్ ఇనిస్టిట్యూట్ ఛైర్‌పర్సన్ బి.పద్మజ వాణి, డాక్టర్ జి.స్పందన తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి



వినతి అందిస్తున్న నేతలు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎపి జిఎల్‌ఐ డిడికి ఫ్యాప్టో వినతి

ప్రజాశక్తి - భీమవరం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. ఏలూరులోని ఎపి జిఎల్‌ఐ డిప్యూటీ డైరెక్టర్ కెఎస్‌వి.ప్రసాద్, శ్రీనివాసరావు, వరకుమార్‌ను ఫ్యాప్టో నేతలు బుధవారం కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. డిప్యూటీ డైరెక్టర్‌కు నేతలు సమస్యలను వివరించారు. లోన్స్ మెచ్యూరిటీ క్లెయిమ్స్ కొంతమందివి రెండు నెలలు గడిచినా మేకర్ సెక్షన్‌లోనే ఉన్నాయని, గతంలో లోన్ తీసుకున్న వారు పూర్తిగా చెల్లించినా నేటికీ డ్యూ చూపుతుందని తెలిపారు. ఎపిజిఎల్‌ఐ నామినీని మార్చుకునే అవకాశం కల్పించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్‌టియు నాయకులు పి.సాయివర్మ, జి.శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, ఎపిటిఎఫ్ నాయకులు ప్రకాశం పాల్గొన్నారు.

మోసపోయిన రైతులను ఆదుకోవాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దళారుల చేతిలో మోసపోయిన రైతులకు ధాన్యం సొమ్ము చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఎపి కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎపి కౌలురైతుల సంఘం, ఎపి రైతుసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద దళారుల చేతిలో మోసపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోయారని తెలిపారు. రైతులు ఫిర్యాదు చేసినా పోలీసులు తొలుత సక్రమంగా స్పందించలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు చేసి పరారైన దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ధాన్యం వ్యాపారం పేరుతో రైతులను మోసం చేసిన దళారులను మంత్రి, పోలీసులు రక్షించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం నిబంధనల రూపొందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎస్‌పిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు , గంగుల గిరీష్ బాబు, కన్వీనర్ కస్తూరి శ్రీనివాసరావు, పెద్దలంక వీర వెంకయ్య పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న నేతలు

నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహిస్తున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరు కానున్నారు. గురువారం ఉదయం 8.45 గంటలకు మంత్రి పార్థసారథి వచ్చి 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. 9.05 గంటలకు పోలీస్ గౌరవ వందన స్వీకరణ, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ సందర్శన, 9.15 గంటలకు ముఖ్య అతిథి సందేశం, 9.30 పోలీస్ కవాతు, 10 గంటలకు వివిధ శాఖల ప్రగతి శకటాల ప్రదర్శన, 10.20 గంటలకు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన, 10.40 గంటలకు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, 11.15 గంటలకు ప్రశంసాపత్రాల ప్రదానం, 11.45 గంటలకు జాతీయ గీతాలాపన కార్యక్రమాలు ఉంటాయి.

ఏర్పాట్లు పరిశీలన

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్ పరిశీలించారు. వేదిక ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లను వారు పరిశీలించారు.

గవర్నర్ ఎట్ హోమ్‌కు శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం

ప్రజాశక్తి - దెందులూరు


శ్రీనివాసరెడ్డి

వివిధ రంగాల్లో సేవలందిస్తున్నవారి గౌరవార్థం రాజభవన్‌లో రాష్ట్ర గవర్నర్ నిర్వహిస్తున్న 'ఎట్ హోమ్' కార్యక్రమానికి ఏలూరు దత్తాత్రేయ రోడ్‌లో ఉన్న పరివర్తన ప్రత్యేక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం అందింది. గవర్నర్ కార్యాలయం నుంచి తనకు ఆహ్వానం రావడం చాలా ఆనందంగా ఉందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అమరవీరుల త్యాగాలను మననం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు

స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతిఒక్కరూ మననం చేసుకోవడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇండోర్ స్టేడియం నుంచి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిశోర్, ఎంఎల్‌ఎ డాక్టర్ కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలతో కలిసి బైక్ ర్యాలీని కలెక్టర్ కె.వెట్రిసెల్వి జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

చాట్రాయి : చాట్రాయిలోని వికాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. వికాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాఠశాల వద్ద నుంచి సెంటర్ వరకు ర్యాలీ చేశారు. భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.లలిత, సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ కంపెనీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగిరిపల్లి జెడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులతో 150 అడుగుల జాతీయ జెండాతో పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సీనియర్ సేల్స్ మేనేజర్ వడ్డమాని సుమేధ మాట్లాడారు.

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం అంగన్వాడీ కేంద్రం-3లో మెయిన్ ఎంపిపి పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు తెల్లం సీతామహాలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.రూప్నీ, జిఎంఎస్‌కె ఎంటి షమీలా సమన్వయంతో జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు.

జాతీయ నాయకులను పట్టించుకోండి సారూ..!

ప్రజాశక్తి - చింతలపూడి


శుభ్రం చేయని జాతీయ నాయకుల విగ్రహాలు

నేడు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దేశమంతా పండుగ వాతావరణం నెలకొంది. కాని చింతలపూడి మండలంలో మాత్రం జాతీయ నాయకులను పట్టించుకునేవారే లేకుండా పోయారు. కనీసం జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేయించి రంగులు వేయని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు అధికారులు, నాయకుల తీరుపై పలు విమర్శలు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని ఎల్ఎన్‌డి.పేట ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యా కమిటీ చైర్మన్ చిక్కాల సీతా రాంబాబు, టిడిపి పోలవరం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గుబ్బ రాంబాబు బుధవారం పరిశీలించారు. భోజనాన్ని రుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. కూర సాంబార్‌లా ఉండడం చూసి ఇది కూరా లేక సాంబారా అని ప్రశ్నించారు. విద్యార్థులకు పెట్టె భోజనాల విషయంలో అశ్రద్ధ వహిస్తే సహించేది లేదన్నారు. మెనూ ప్రకారం సూచి, శుభ్రతలతో రుచికరంగా వండి, వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించే విధంగా చర్య లు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

నేరాలు - ఘోరాలు

కె.జగ్గవరంలో పట్టపగలు చోరీ

టి.నరసాపురం :బంగారు ఆభరణాల చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌ఐ డి.దుర్గామహేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కె.జగ్గవరం గ్రామానికి చెందిన తెలే కృష్ణ ఈ నెల 13వ తేదీన తన ఇంటికి తాళం వేసి ఉదయం ఎనిమిది గంటలకు భార్యతో కలిసి కూలిపనికి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 12.30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటితాళం కోసి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా పగులగొట్టి ఉంది. అందులో దాచిన రెండు బంగారపు ఉంగరాలు, బుట్టాజోడు, రూ.30 వేల నగదు మొత్తం రూ.52,500 విలువైన బంగారపు వస్తువులు చోరీకి గురయ్యాయని గుర్తించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బైకును ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు

ఉంగుటూరు :216వ జాతీయ రహదారి ఉంగుటూరు వద్ద బుధవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు. ద్వారకాతిరుమల నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్న కారు ఉంగుటూరు వద్ద ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న పూళ్లకు చెందిన ఎ.నాగార్జున, వి.సతీష్ గాయాలపాలయ్యారు. వారిని స్థానికులు హైవే అంబులెన్సులో తాడేపల్లిగూడెం ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.

రూ.23,68,485 విలువైన ఎరువులు సీజ్

ముసునూరు :ముసునూరులోని శ్రీ అమృత ట్రేడర్స్‌లో విజిలెన్స్, వ్యవసాయ శాఖాధికారులు సంయుక్తంగా బుధవారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో రూ.23,68,485 విలువైన 16.121 మెట్రిక్ టన్నుల ఎరువులు వ్యత్యాసం గుర్తించి సీజ్ చేసినట్లు రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌ఛార్జి అధికారి కరీములా షరీఫ్, మండల వ్యవసాయధికారి ఎస్.మధుమోహన్ తెలిపారు. యజమానిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఏలూరు స్పోర్ట్స్ :రోడ్డు ప్రమాదంలో ప్రయివేట్ కాంట్రాక్టర్లు చేసే వ్యక్తి మృతి చెందిన ఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పాలకొల్లు ప్రాంతానికి చెందిన తులసివెంకటమణికుమార్ (31) నగరంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రయివేట్ కాంట్రాక్టులు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఈ కాంట్రాక్టు పనుల నిమిత్తం అతను కొంతకాలంగా శ్రీరామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. బుధవారం అతను బైక్‌పై హనుమాన్ జంక్షన్ వెళ్లి తన స్నేహితురాలైన అంజనవైష్ణవితో కలిసి తిరిగి ఏలూరు బయలుదేరాడు. ఈ క్రమంలో వెనుకగా వచ్చిన పాల వాహనం బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మణికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. అంజన గాయాల పాలైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మణికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. రూరల్ ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరి సహకారంతో మండలాభివృద్ధికి కృషి

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
జనసేన మండల కన్వీనర్ నాగరాజు, ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ నవీన్
రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రణాళిక

ప్రజాశక్తి - టి.నరసాపురం


అడపా నాగరాజు


సిహెచ్.నవీన్

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్, పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజుల సహకారం, మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకుల సమన్వయంతో మండలాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని జనసేన మండల కన్వీనర్ అడపా నాగరాజు, ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ సిహెచ్.నవీన్ అన్నారు. మండల కేంద్రమైన టి.నరసాపురంలోని జనసేన పార్టీ కార్యాల యంలో క్రియాశీలక సభ్యులతో కలిసి ఆయన బుధ వారం విలేకర్లతో మాట్లాడారు. మండలంలో ప్రధానంగా ఆర్అండ్‌బి రోడ్లు, సీసీ రోడ్లు, తాగునీటి సమస్య, డ్రెయినేజీలు, గృహ నిర్మాణం వంటివి ప్రధాన సమస్యలుగా గుర్తించామన్నారు. ఎంఎల్‌ఎ, ఎంపీల నిధులతో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, విద్యుత్ సౌకర్యాలు లేని వల్లంపట్ల వంటి కాలనీల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, సరైన వసతులు లేని ప్రభుత్వాసుపత్రుల్లో పూర్తిస్థాయిలో కల్పించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న టి.నరసాపురం పశువుల ఆసుపత్రి, నిర్మాణంలో ఉన్న సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆగిపోయి ఉన్న భవనాల నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపునకు ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్లి పూర్తయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేనివారికి కూటమి ప్రభుత్వంలో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.నాలుగు లక్షలు మంజూరుకు, గత ప్రభుత్వంలో ఒక్క బిల్లు పడని లబ్ధిదారులకు, కేవలం ఒక్క రూపాయి పడిన వారికి లాభం చేకూరుతుందని, పెండింగ్‌లో ఉన్న ఇళ్లు, ప్రారంభించనివి పూర్తవుతాయని, లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని చెప్పారు. పొంతరోడ్లు, కల్వర్టులు, పంటపొలాలకు వెళ్లే రోడ్లు, చెరువుల అభివృద్ధి, పూడిక తీతలు, లింకు రోడ్లన్నీ ఎంఎల్‌ఎ, ఎంపీ ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు.

పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యం

మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి జనసైనికులందరితో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం మండలంలో 500 ఉన్న సభ్యత్వాలు 1800 పైగా పెరిగాయని, వచ్చే ఎన్నికల నాటికి పదివేలకు పైగా పూర్తి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. జనసేనలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.ఐదు లక్షలు ప్రమాద బీమా వస్తుందని, మండలంలో మెట్టగూడేనికి చెందిన నూతి సత్యనారాయణ, తిరుమల దేవిపేటకు చెందిన జట్లనాగదుర్గారావు కుటుంబాలకు రూ.ఐదు లక్షల చొప్పున పార్టీ అధిష్టానం అందించిందని గుర్తు చేశారు. సెప్టెంబర్ రెండో తేదీన మండలంలో బ్లడ్ క్యాంపు, గ్రూప్ టెస్ట్ క్యాంపులు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎవరికీ ఏ గ్రూప్ బ్లడ్ అవసరమైనా అందిస్తామన్నారు. టి.నరసాపురంలో ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు, పార్టీ పెద్దలు కరాటం సాయి, గడ్డమడుగు రవికుమార్ మండల నాయకులతో కలిసి పార్టీ కార్యాలయం ప్రారంభించి కార్యాలయంలో ప్రజాసమస్యలు పరిష్కారానికి ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసి ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

కొయ్యలగూడెంలో అభిషా పిల్లల ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

పట్టణంలో అభిషా పిల్లల ఆసుపత్రి ఏర్పాటు చేయడం సంతోషకరమని ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు, గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, పోలవరం మాజీ ఎంఎల్‌ఎ మొడియం శ్రీనివాసరావు తెలిపారు. అభిషా పిల్లల ఆసుపత్రిని వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పిల్లల ఆసుపత్రులు లేక వైద్యం కోసం ఇతర పట్టణాలు వెళ్లాల్సి వస్తుందని, పిల్లలకు మంచి వైద్యం అందించాలని వైద్యులు అశోక్, సుమంత్‌లకు సూచించారు.

అలుపెరగని 'జెండా' శ్రామికుడు

ప్రజాశక్తి - ఏలూరు


జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న సుభాని

జాతీయజెండా రూపశిల్పి పింగళి వెంకయ్య. శాంతి, సమానత్వం, శౌర్యం వంటి వాటికి జాతీయజెండాకు ప్రతిరూపం. మన స్వాతంత్ర్య భారత సమరస్ఫూర్తికి ప్రతిరూపంగా త్రివర్ణపతాకం నిలుస్తుంది. ఈ విషయాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేయటానికి పాటుప డుతున్నారు షేక్ మాబు సుభాని. పింగళి వెంకయ్యను స్మరించుకుంటూ ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ గత 27 సంవత్సరాలుగా నిర్విరామంగా ఆయన చేస్తున్న కృషి అమోఘం. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన షేక్ మాబు సుభాని జాతీయ సమైక్యతా స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయటానికి దాదాపుగా మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్యానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా (ఆజాదికా అమృత్ మహోత్సవ్) నెక్సన్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకకు 500 జెండాలను తయారుచేసి ఉచితంగా అందించారు. పింగళి వారసులను సన్మానించారు. స్కూళ్లు, కళాశాలలకు మరో 500 జెండాలు అందించారు. హర్‌ఘర్‌తిరంగా పిలుపుమేరకు వెయ్యి జెండాలను పంచారు. పింగళి వెంకయ్య చిత్రపటాలు, జెండాలతోపాటుగా 200కు పైగా కృష్ణాజిల్లా, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ, తిరుపతి జిల్లాల్లో పంపిణీ చేశారు. 2023లో బాపులపాడు మండలం వేలేరులో జవహర్ నవోదయ విద్యాలయం వద్ద కొంతమంది దేశభక్తులు, మానవత సేవా సంస్థ సహకారంతో పింగళి వెంకయ్య విగ్రహ ప్రతిష్ట చేశారు. ఏలూరులో కూడా చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏటేటా ఆగస్టు రెండో తేదీన పింగళి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తయారైన జెండాలను ఆవిష్కరించి ఆరోజు నుంచి పంపిణీ ప్రారంభిస్తుంటారు. పింగళి వెంకయ్య, ఘంటసాల వెంకటేశ్వరరావు కుటుంబంతో సుభాని కుటుంబానికి అనుబంధం ఉంది. వారు మరణించిన తర్వాత ఆయా కుటుంబాలతో అనుబంధం కొనసాగింది. పింగళి వెంకయ్యకు సరైన గుర్తింపు రాలేదని, ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ సుభాని జాతీయజెండాలను తయారు చేయటం ప్రారంభించారు. గత 27 సంవత్సరాలుగా ఈ కృషిని కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మూడు వేలకుపైగా జెండాలను ఉచితంగా పంపిణీచేశారు. దేశభక్తి, అభ్యుదయం, సమానత్వం, సౌభ్రాతత్వం వంటివి అణువణువునా పెంపొందించుకున్న ఆయన పింగళి స్ఫూర్తితో జాతీయ జెండాలను ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాలయాలకు అందించారు. ఏటేటా స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే సందర్భంగా జెండాలను ఉచితంగా అందిస్తున్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు, పశ్చిమగోదావరి, గుంటూరు, కడప తదితర జిల్లాల్లో ఈ జెండాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఏలూరులో ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్‌డిఒ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపనాచౌదరి, సిఆర్.రెడ్డి కళాశాల ప్రిన్సిపల్, జనసేన ఏలూరు ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, ఇడా ఛైర్మన్ ఎం.ఈశ్వరీబలరామ్ తదితరుల చేతులమీదుగా జెండాలను పంపిణీచేశారు.

భోజన కంచాలు వితరణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

తల్లా పురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 70 భోజన కంచాలను గ్రామానికి చెందిన భావన నాగేశ్వరరావు బుధవారం వితరణ చేసినట్లు ఉపాధ్యాయుడు పుప్పాల నరసింహారావు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని చెప్పరు. విజేతలకు బహుమతులు, జ్ఞాపికలను సర్పంచి పసుమర్తి నరసింహారావు సమకూర్చారని, ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం రోజున పంపిణీ చేయనున్నామని తెలిపారు.

ఫెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - ముసునూరు

శ్రీ శారద విద్యాసంస్థల ఛైర్మన్ కె.శంకరరావు అధ్యక్షతన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

80 శాతం రాయితీపై విత్తనాలు

ప్రజాశక్తి - పోలవరం

మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన అధిక వర్షాల కారణంగా నారుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. నారుమడులు దెబ్బతిన్న రైతులకు 80 శాతం రాయితీపై వరి విత్తనాలు అందించనున్నట్లు పోలవరం మండల వ్యవసాయ శాఖాధికారి కె.రాంబాబు తెలిపారు. నారుమడులు దెబ్బతిన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు గ్రామ కాపురస్తులు, పాలకొల్లు పల్లపువీధిలో డో.నెం. 17-2-15లో నివసిస్తున్న **వింజుమూరి రామకృష్ణ**, S/o. late **వెంకటరత్నం** అను నేను ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది.

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పాలకొల్లు సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం. 207/1980** రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్-రిజిస్ట్రారులో చేరిన పాలకొల్లు మున్సిపల్ ఏరియాలోని ప్రస్తుత 5వ వార్డులోని బ్రాడీపేట, 4వ వీధి, రామాలయంకు తూర్పు వైపున ఉన్నటువంటి మున్సిపల్ అసిస్మెంట్ నెం. 2106రు దాఖలా స్థలంకు హద్దులు, కొలతలు వివరం.

తూర్పు: జొన్నాడ కనకం గారి తాలూకు డాబా వాటా - అ. 60-2లు. **దక్షిణం:** జొన్నాడ అప్పారావు వగైరాల స్థలం - అ. 15-0లు. **పడమర:** పి.డబ్ల్యూ.డి. వారి ఖాళీ స్థలం, రామాలయం - అ. 60-2లు. **ఉత్తరం:** రాజ వీధి - అ. 14-05లు.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 100.272 ల్కు చ॥మీ॥ 83-83 ర్లు స్థలము, ఆర్.సి.సి. డాబా ఇల్లు నాకు మాత్రమే దాఖలు పడి ఉన్నది. దీనిపై ఎవరు ఎటువంటి హక్కుదారులు అని గాని, వారసులు అని గాని, అమ్మకాలు, కొనుగోలు జరిగిన ఎడల అవి చెల్లనేరవు. అవి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొందును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వింజుమూరి రామకృష్ణ
ప॥గో॥జిల్లా

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం, పెనుమడం, అల్లంగుంట డోర్‌నెం. 8-76కి చెందిన గెద్దాడ నర్సింహరావు, S/o.సాయిబాబు అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం.U8595043. మా ఇంటి వద్ద నుండి పాలకొల్లు బస్‌స్టాండ్ సమీపంలో గల జిరాక్స్ సెంటర్‌కి పాస్‌పోర్టు జిరాక్స్ తీయించునిమిత్తం నా మోటారు సైకిల్‌పై వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గెద్దాడ నర్సింహరావు, S/o.సాయిబాబు,
అల్లంగుంట, పెనుమడం, పోడూరు మండలం,
ప.గో.జిల్లా. సెల్: 9949747256

డాక్యుమెంట్ పోయినవి

మా తాత గారి ద్వారా సంక్రమించిన సిరాస్తి దస్తావేజులు పడి పోయినవి. దస్తావేజు నెంబరు : 944/1966 మరియు విల్ డాక్యుమెంట్ 67/1994 గల దస్తావేజులు ది.4-08-2024 ఇంటి నుండి జిరాక్స్ సెంటర్ కు వెళుతుండగా పడిపోయినవి ఈ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఆదిమూలం దీపిక సూర్య శ్రీ,
ఆదిమూలం వెంకట కోటేశ్వరరావు
హౌస్ నెంబర్ : 6 -129
చాట్రాది వారి వీధి , పెనుగొండ మండలం
పెనుగొండ , ప.గో.జిల్లా. పిన్ : 534320
సెల్ : 8008485486

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.6/2023

Between:
Petitioner :
Emana Ramanjaneyulu, S/o.Tataiah, R/o.Kanuru Village, Machilipatnam Mandal, Krishna District.
And
Respondents:
1.Parasa Mulaswamy, S/o.Peddiraju, R/o.D.No.1-4, Parasavari Meraka, Turputallu Village, Narsapuram Mandal, West Godavari District.,
2.Parasa Nagaraju, S/o.Peddiraju, R/o.D.No. 1-4, Parasavari Meraka, Turputallu Village, Narsapuram Mandal, West Godavari District.,
3.Parasa Durga Devi, W/o.(Late) Durga Prasad, R/o.D.No.1-4, Parasavari Meraka, Turputallu Village, Narsapuram Mandal, West Godavari District.,
4.Bellamkonda Subbalakshmi, W/o.Nageswara Rao, R/o.D.No.4-143, Kummara purugupalem(South), Mogaltur Mandal, West Godavari District.,
5.The Official Receiver, West Godavari District., Eluru.

ఈ నెంబరు Insolvency Petition లో IP.No.6/2023 రులో సదరు పై 1 నుండి 5 రెస్పాండెంట్లుకు పై శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ది.23.8.2024 సం.రం తేది ఉదయం 10.00 లకు మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో హాజరు కావలసినదిగా పై 1 నుండి 5 రెస్పాం డెంట్లకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బొలిశెట్టి నవీన్‌కుమార్
అడ్వకేట్, నరసాపురం.
తేది.13-8-2024 సెల్: 8179705000

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.137/2023 in O.S.237/15

Between:
Dokala Malleswari ...పిటిషనరు/4వ ప్రతివాది
Vs
Dungala Venkata Durga & Others ...Respondents

పై నంబరు పిటిషను పిటీషనరు / 7వ ప్రతివాది తనను 2వ వాదిగా Transpose చెయ్యమని దాఖలు చెయ్యగా, 1వ రెస్పాండెంటు/వాది గారు యొక్క ప్లీడరు గారు మీరు రానందున no instructions చెప్పినందున, శ్రీకోర్టు వారు 1వ రెస్పాండెంటు అయిన దుంగల వెంకట దుర్గ, W/o.సత్యనారాయణ బస్టాండు దగ్గర, నూజివీడు, కృష్ణాజిల్లా గార్కి నోటీసులు పంపగా, తీసుకొనకుండా కాలయాపన చేయుచుండగా, శ్రీకోర్టు వారు సదరు 1వ రెస్పాండెంటు కు Substituted Service ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు యిచ్చినారు. కావున మీరు ది.23.8.2024న పైకోర్టులో ఉదయం 10.30 గం॥లకు ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని వచ్చి మీ అభ్యంతరములు తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు గావింతురన యందుమూలముగా తెలియ చేయడమైనది.

చిత్తగించవలెను
తాడేపల్లిగూడెం **వి.వి.సత్యనారాయణమూర్తి**
తేది.14-8-2024 పిటీషనరు తరపు న్యాయవాది

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.313/2022

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
తోలేటి సత్యకుమారి అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D1 : తోలేటి సత్యకుమారి, W/o.రామమూర్తి, ఇలపకుర్రు, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : మారిశెట్టి వీరాస్వామి , 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది.14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.58/2020

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
వేములు శ్రీనివాస్ అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D2 : తొంటా శ్రీనివాసరావు, S/o.రామారావు, డో.నెం.4-105, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది.14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.295/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
కట్టా రామలక్ష్మి అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D1 : కట్టా రామలక్ష్మి, W/o.వెంకట నారాయణ, డో.నెం.2-13, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : తొంటా శ్రీనివాసరావు, S/o.రామారావు, 2-145, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది.14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.329/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
వెలగన నాగేశ్వరరావు అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D1 : వెలగన నాగేశ్వరరావు, S/o.సత్యనారాయణ, డో.నెం.2-85, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : వేముల వెంకటరత్నం గాంధి, S/o.మోహనరావు, 4-118, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది.14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S.No.129/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ...వాది
అండ్
తోలేటి భవాని అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D1 : తోలేటి భవాని, W/o.పాండురంగారావు, డో.నెం.2-79, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
D2 : తోలేటి పాండురంగారావు, S/o.నర్సింహరావు, 4-118, 4th బ్లాకు, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20.08.2024 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్,
3-4-10, జంపావారి వీధి,
నరసాపురం -534 275,
నరసాపురం ప.గో.జిల్లా.
తేది.14.8.24 ఫోన్:08814-274628.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.115/2023

Rudra Techno Feeds Rep by its Managing Partner R.Sridhar Varma ...Plaintiff
And
1.Katakam Rama Kumar
2.Sri Rama Traders
Rep by its Proprietor, Katakam Rama Kumar ...Defendants

1వ ప్రతివాది : కటకం రామకుమార్, S/o.నాగరాజు, D.No.3-9(1), Siram vari Meraka, Turpu Tallu Post, Narasapuram Mandal, W.G.District - 534 280.
2వ ప్రతివాది : Sri Rama Traders, Rep by its Proprietor Katakam Rama Kumar, D.No.6-204/1, Indukuri Nagaraju Complex, Main Road, Vempa Village, Bhimavaram Mandal, W.G.District - 534 207.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన 1.కటకం రామకుమార్ మరియు 2.శ్రీరామ ట్రేడర్స్ వారు శ్రీయుత శ్రీకోర్టు వారి ద్వారాను, మరియు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారాను సమన్లు పంపినను తీసుకోనక కాలయాపన చేయుచున్నారు. అని దానిపై శ్రీయుత శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం **ది.12-09-2024** తేదికి వాయిదా అయ్యివున్నది. కావున ప్రతివాదులు అయిన 1.కటకం రామకుమార్, 2.శ్రీరామ ట్రేడర్స్ వారు **ది.12-09-2024** తేదీన ఉదయం గం.10.30 ని॥లకు తమ అభ్యం తరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత శ్రీకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు ప్రతివాదులైన 1.కటకం రామకుమార్, 2.శ్రీరామ ట్రేడర్స్ వారు పరోక్షమున తీర్మానించ బడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి శివాజీరాజు
వాది తరపు న్యాయవాది
భీమవరం భీమవరం, ప.గో.జిల్లా.
తేది.14-8-2024 సెల్:9440221139